

# బహుముఖప్రజ్ఞాశాలి బాలు

రచన : బి.యస్. జగదీష్



అభిమాన గాయకుడు అరవై వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో

అఖిలాంధ్ర ప్రజానీకానికి అందిస్తున్న అపూర్వ కానుక

# బాలూ జీవితంలో దాగిన కొన్ని నిగూఢ రహస్యాలు

1. బాలూ కెప్టెన్‌గా వ్యవహరించిన క్రికెట్ టీం ఏది?
2. బాలూను చెంపదెబ్బ కొట్టిందెవరు?
3. బాలూను ఏడిపించిన సంగీత దర్శకుడెవరు?
4. బాలూ ఖూనీ చేసిందెవరిని?
5. బాలూ పేరు మీద 'అభిమాన సంఘం' స్థాపించిన గ్లామర్ హీరోయిన్ ఎవరు?
6. బాలూ రాముడే కాదు కృష్ణుడు కూడా. ఎలా?
8. బాలూతో ఫారిన్‌టూర్‌కు రానన్న సంగీత దర్శకుడెవరు?
9. బాలూను వద్దన్న ప్రముఖ నటుడెవరు?
9. బాలూ మరొకరికి పాడకూడదన్న నటుడెవరు?
10. బాలూతో తగాదాపడ్డ దర్శకుడెవరు?
11. బాలూ ఘంటసాలకు ట్రాక్ పాడిన సినిమా పాట ఏది?
12. బాలూ కోరస్ పాడిన సినిమా ఏది?
13. బాలూ చేయి విరగ్గొట్టిన ప్రబుద్ధుడెవరు?
14. ఆర్కోణరావు బాలూ కొడుకెలా అయ్యాడు?
15. బాలూను చిక్కుల్లో పడేసిన స్నేహితుడెవరు?
16. బాలూ ఏ సినిమా తీసి చేతులు కాల్చుకున్నాడు?
17. బాలూను పడేసిన పక్కింటి  అమ్మాయెవరు ?

ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలనుకుంటున్నారా?

ఆలస్యం దేనికి. చదవండి. చదివించండి.....

అలరించే పాటలతో - అరుదైన ఛాయాచిత్రాలతో - అందమైన బాలూ సంతకంతో




# కృతజ్ఞతలు

ముందుగా నా మాన్యుస్క్రిప్ట్ ఓపిగ్గా చదివి "వెరీగుడ్" అంటూ సర్టిఫైచేసి ప్రోత్సహించడమే కాకుండా, మిట్టమధ్యాహ్నమైనా, అర్ధరాత్రిఅయినా తలుపుతడితే, విసుక్కోకుండా ఆదరించి, నా మీద జాలితో అపురూపంగా దాచుకున్న అమూల్యమైనసమాచారం, ఫొటోలు అందించిన డా॥. కె.వి.రావ్ (అధ్యక్షులు, ఘంటసాల గానసభ) గారికీ,

పుస్తకప్రచురణకుముందు, బాలూగారిజీవితంలో ఎన్ని అడ్డంకులూ, ఇబ్బందులూ ఎదురయ్యాయో, అంతకుమించి అవాంతరాలు ఎదురుకావడంతో ఏంచెయ్యాలో పాలుపోక చతికిలబడ్డనాకు, ఉత్సాహాన్నిఇచ్చి పైకిలేపిన శ్రీ చీనేపల్లి రఘునందన్ (ఛైర్మన్, టేకాఫ్ ఎడ్యుకేషన్ ఎకాడమీ), శ్రీ శేషాద్రిశేఖర్ (ఎం.డి, టేకాఫ్ ఎడ్యుకేషన్ ఎకాడమీ) గార్లకూ, శ్రీ గణేష్ (సి.ఇ.ఓ, వాల్మీకి కన్సల్‌టెంట్స్) గారికీ,

అప్రోచ్ అవ్వడం చేతకాకపోవడం వల్లా, రాబట్టుకొనేవిధానం తెలీకపోవడంవల్ల అసంఖ్యాక బాలూగారి అభిమానుల నుంచి అవసరమైన వనరులు సమకూర్చుకోలేని పరిస్థితులలో, "మాన్యుస్క్రిప్ట్" అటకెక్కిందని తెలుసుకొని, దాని దుమ్ము దులిపి వెలుగులోకి తీసుకురావడంలో ప్రధానపాత్రవహించిన శ్రీ భాస్కరుని భద్రగిరీష్‌గారికీ,

వంటపనీ, ఇంటిపనీ చేసుకుంటూ నా పిచ్చి రాతల్ని ఓపిగ్గా చదివి తెలుగులో టైపింగ్ చేసిన చి॥ల॥సౌ॥ అపర్ణ నాగలక్ష్మికీ, కుమారి నాగశిరీషకూ,

టెలీఫోన్ బిల్లు ఎక్కువవుతున్నా, ఏ మాత్రం గొణక్కుండా విషయసేకరణ కోసం ఎందరెందరితోనో ఎంతోసేపు మాట్లాడడానికీ, నాతో గడపవలసిన అమూల్య సమయాన్ని త్యాగంచేసి, ఎక్కడెక్కడో తిరగడానికీ, అవకాశం కల్పించిన నా శ్రీమతికీ,

ఫొటోలు / సూచనలు అందించిన శ్రీ యన్.బి.యస్. ప్రసాద్, శ్రీ మద్దాలి రఘురాం (కిన్నెర ఆర్ట్స్), శ్రీ ఆర్.వి. రమణమూర్తి (నిర్మాత), శ్రీ కృష్ణమూర్తి (పాడ్స్), శ్రీ ఫణి (కాంగో), శ్రీ సూరిబాబు, శ్రీ శ్రీకాంత్ (క్రియేటివ్ లింక్స్) గార్లకూ, శ్రీ కె. దయానంద్ ( దాత్రి డిజైనర్స్ ) శ్రీ కంపెల్ల రవిచంద్రన్‌గార్లకు, " ఘంటసాల స్వరాలయ " కనిగిరివారికి,

వివిధ కార్యక్రమాల నిర్వహణలో తలమునకలైఉన్నా, నా మీద అభిమానంతో అమూల్యమైన సూచనలను, అద్భుతమైన ఫోటోలను అందించిన శ్రీ సంజయ్ కిషోర్ గార్కి,

అతితక్కువకాలంలో ఆత్మీయుడై, బాలూ " పెద్దమనసు ", నా " చిన్నమనసు " ల మధ్య నలిగి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీ వై. మురళి (బాలూ స్నేహితులు) గార్కి,

**నా హృదయపూర్వక కృతజ్ఞతలు.**

పుస్తకం (డమ్మీకాపి)ని మురళిగారిద్వారా బాలూ గారికి పంపి, అభిప్రాయం తెలుపమన్నాను. 3 రోజుల్లో తిరిగివస్తుందనుకున్నాను. రాలేదు. నాకు కంగారెక్కువైంది. మురళిగారి గొంతుమీద కూర్చున్నాను. అరా తీస్తే తెలిసింది. పిల్లిని చంకనేసుకున్నట్లు ఆయన పుస్తకాన్ని చంకన పెట్టుకుని దేశ విదేశాలూ తిరుగుతున్నారనీ, ఏ మాత్రం సమయం దొరికినా (షూటింగ్ గ్యాప్‌లలో, ఫ్లైట్‌లో ప్రయానిస్తున్నప్పుడుకూడా) అవసరమైన సవరణలు చేస్తున్నారని. 30 రోజుల తరువాత తిరిగొచ్చిన పుస్తకంలోని పేజీలను ఆత్రంగాతిరగేశాను. అన్నిరోజులసమయం ఎందుకు తీసుకున్నారో అర్థమైంది. ఆయన శ్రద్ధతో ప్రతిఅక్షరాన్నీ గమనించాడు. శ్రమతీసుకొని తప్పులను సరిదిద్దారు. అవసరమైనచోట మార్పులు చేర్పులు చేశారు. ఆయనను బాగా ఇబ్బందిపెట్టానన్న విషయం అర్థమైంది నా " పైత్యం " " పాండిత్యం" తెలిసొచ్చి సిగ్గుపడ్డాను. ఎల్.కె.జి పిల్లాడిలా బుద్ధిగా సవరణలు సమకూర్చాను. ఆయనకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో అర్థంకావడం లేదు.

* * *



# అంకితం

తెలుగు చలన చిత్ర పరిశ్రమలోపప్రథమంగా నేత్రదానం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి, ఎందరో జీవితాల్లో వెలుగును నింపిన ఆంధ్రుల అభిమాన నటుడు చిరంజీవిగార్కి........................పాదాభివందనాలతో



# నామాట

### నేనెలా బాలూ అభిమానినయ్యాను ?

బాలు నాకు బంధువు కాదు. స్నేహితుడు కాదు. ఆయనతో నాకెలాంటి ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు లేవు. కాకపోతే ఆయన జీవితం ఓ తెరిచిన పుస్తకం కాబట్టి ఆయన గురించి కొంత తెలుసుకోగలిగాను. అది సక్రమంగా కాగితం మీద పెట్టగలిగితే నాజన్మ ధన్యమైనట్లే.

ఒక రోజు బాలూని కలసి "మీమీద ఓ పుస్తకం వ్రాయాలనుకుంటున్నాను. మీ అనుమతి కావాలి" అన్నాను. "నేను ప్రజల మనిషిని. ఐ యామ్ ఎ పబ్లిక్ ప్రాపర్టీ. నామీద పుస్తకం వ్రాయడానికి అనుమతి అవసరం లేదు. మీకు తోచినట్లు వ్రాసుకోవచ్చు" అన్నారాయన.

నాకు ధైర్యం వచ్చింది. కలం, కాగితం తీసుకొని రంగంలోకి దిగాను. ముందుగా బాలూమీద పుస్తకం వ్రాయాల్సిన అవసరం గురించి ప్రస్తావిస్తాను.

వ్యక్తిగా, గాయకుడిగా బాలూమీదున్న అభిమానాన్ని పక్కన పెడితే, ఆయన మీదున్న కొన్ని అపోహలు – ఆరోపణలు తొలగించాల్సిన బాధ్యత నామీదుంది. పైగా–

మానవత మూర్తీభవించిన మనిషిగా –
సంగీత ప్రియులను అలరించే గాయకునిగా–

సకల జనుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న బాలూని, ఓ మార్గదర్శిగా భావించి అనుసరించాలనుకొనే వాళ్ళకు, ఇందులోని అంశాలూ, సంఘటనలు తప్పక ఉపయోగపడతాయని నా దృఢవిశ్వాసం.

అంతేకాకుండా, ఈ కాలంలో మనపెద్దలు డబ్బు ఎలా సంపాదించాలో పిల్లలకు చెబుతున్నారు. చదువుసంధ్యలు నేర్పుతున్నారు. తెలివితేటలు పెంపొందించుకోవడం ఎలాగో వివరిస్తున్నారు. వారు సౌకర్యంగా జీవించడానికి అన్ని వసతులూ సమకూరుస్తున్నారు. కానీ వీటి అన్నింటికంటే ముఖ్యమైన మంచి గురించి చెప్పడం, సంస్కారాన్ని నేర్పడం మాత్రం మరచిపోతున్నారు. ఫలితంగా దేశాభ్యున్నతికి పాటు పడవలసిన భావిభారతపౌరులు తప్పటడుగులు వేస్తున్నారు. ఇలాంటి దారుణమైన, దయనీయమైన పరిస్థితులలో "మంచిమాట" చెప్పే మనిషి గురించి వ్రాస్తే సమాజానికి కొంతైనా మేలు చేకూరుతుందని నా ఆశ.

బరువైన ఉద్యోగబాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఓ పుస్తకం వ్రాయడమన్నది నామటుకు నాకు కష్టమైన పనే. కానీ ఎంతో ఇష్టంతో చేస్తున్న పని. ఓ విధంగా ఈ కాలంలో ఓ పుస్తకం వ్రాయడమన్నది సాహసంతో కూడుకున్న పనే. ఎందుకంటే టీవీ ఛానళ్ళలో ప్రసారమయ్యే వివిధ కమర్షియల్ కార్యక్రమాలకు అలవాటు పడ్డ జనాన్ని, పుస్తకపఠనం వైపు మళ్ళించడం సామాన్య విషయం కాదు. కానీ ఇందులోని కథానాయకుడు

అజాత శత్రువూ, అందరికీ కావలసినవాడూ, అభిమానపాత్రుడూ కావడం మూలాన నా సాహసానికి తగిన ఫలితం ఉంటుందని నా ప్రగాఢ విశ్వాసం.

మొదట్లో అటు టీవీలో ప్రసారమయ్యే కార్యక్రమాలలో కానీ, వేదిక మీద జరిగే సంగీత సభాకార్యక్రమాలలో కానీ, సమయం కల్పించుకొని నీతివాక్యాల గురించో, తెలుగుభాష గురించో, తెలుగు పద్యం గురించో, సమాజాన్ని పట్టిపీడుస్తున్న విషమ సమస్యల గురించో, మనిషికి ఉండి తీరవలసిన సత్ప్రవర్తన గురించో బాలూ పనిగట్టుకొని మరీ ప్రస్తావించడం చూసి "ఏవో నాలుగు పాటలు పాడి, నాలుగు రాళ్ళు సంపాదించుకొని జారుకోక, సమాజాన్ని ఉద్ధరించడానికి నడుంకట్టిన సంఘసంస్కర్తలా ప్రసంగాలు దంచేస్తున్నాడేమిటి! వయసు పెరిగే కొద్దీ ఈయనకు చాదస్తం ఎక్కువవుతున్నట్లుంది!" అని విసుక్కొనేవాడ్ని. కానీ రోజు రోజుకు నైతిక విలువలు దిగజారిపోతున్న ఈ భూలోక నరకంలో, అడుగడుగునా అనుభవిస్తున్న బాధలు గుర్తొచ్చిన మరుక్షణం ఆయన పడుతున్న "ఆవేదన", నాకర్థమైంది. ఆ తరువాత ఆయన గురించి వ్రాయడం మొదలుపెట్టాను. నిజం చెప్పాలంటే నేను ఆయన అభిమానిని కాలేదు. ఆయనే నన్ను తన అభిమానిగా మలుచుకున్నారు.

నాకు బాలూ వ్యక్తిగా, గాయకుడిగా, ఘంటసాలకు వారసుడిగా కూడా అభిమానపాత్రుడే. ఒక పార్శ్వాన్ని స్పృశించి మరో పార్శ్వాన్ని వదిలేస్తే సంపూర్ణం కాదు కాబట్టి, గాయకుడిగా ఆయన పాటల్లోని ప్రతిభా కౌశలాన్ని, మనిషిగా ఆయన వ్యక్తిత్వంలో ఇమిడిన ఔన్నత్యాన్నీ విశదీకరించే ప్రయత్నం చేశాను.

బాలూ పాడిన ముప్ఫైఐదువేల పాటలను విశ్లేషించి, విశదీకరించే శక్తి నాకు లేదు. శక్తికి మించి కృషి చేసి విపులీకరించినా, అది మనిషి మోయలేనంత ఉద్గ్రంథమవుతుంది తప్ప, పాఠకులకు అందుబాటులో ఉండదు. అందుకే అన్ని వర్గాల పాఠకులను అలరింప చేయాలన్న తలంపుతో సాహితీమిత్రుల సలహాలననుసరించి, వీలైనంత వరకూ అవసరమైన సమాచారాన్ని సేకరించి పొందుపరిచాను. అలాగే వారి సూచనల మేరకు పదోచ్ఛారణలో, భావప్రకటనలో, రాగాలాపనలో, నవరసాలొలికించడంలో బాలూ ప్రతిభాపాటవాలేమిటో పాఠకులకు సులభంగా అర్థమయ్యేందుకు కొన్ని ముఖ్యమైన పాటలను ప్రచురించడం జరిగింది. అన్నం ఉడికిందో లేదో తెలుసుకోవడానికి నాలుగు మెతుకులు పరిశీలిస్తే సరిపోతుంది. అలాగే ఓ గొప్ప వ్యక్తి విలువ ఏమిటో తెలిపేందుకు ఉన్న విషయాన్ని సంక్షిప్తంగా మనసుకు హత్తుకొనేలా పాఠకుడికి చేరవేస్తే సరిపోతుందని నా అభిప్రాయం. ఈ విషయంలో రమ్యమైన రవీంద్రుని రసగుళికలు (గీతాలు), శరత్‌చంద్రఛటర్జీ నవలలు, ఆత్రేయ పాటలు నా కాదర్శం. ఏదిఏమైనా, 'పుర్రెకో బుద్ధి జిహ్వకో రుచి' అన్నట్లు పాఠకుల దృష్టిలో గొప్ప పాటలు కానీ, సంఘటనలు కానీ ఏమైనా "మిస్" అయితే క్షంతవ్యుడ్ని.

ఆయన మాటనూ, పాటనూ, కదలికనూ నిశితంగా పరిశీలించాను. నాకు ప్రత్యేకంగా కనిపించిన విషయాలు ఆయనకు "క్యాజువల్" గా అనిపించి ఉండవచ్చు. బహుశా ఆయనకు తెలిసి ఉండక పోవచ్చు కూడా! తెలిసినా, మరిచిపోయి ఉండవచ్చు. బట్! నాకు మాత్రం గొప్పగా, థ్రిల్లింగ్‌గా అనిపించాయి. అందుకే ధైర్యంగా వాటిని పాఠకుల ముందుంచుతున్నాను. నా ఉద్దేశంలో ఆయనో సాధారణ వ్యక్తి కాదు. నిస్సందేహంగా "ఏన్ ఎక్స్ట్రార్డినరీ పర్సనాలిటీ. జీనియస్". ఇంతకు మించి వ్రాయడానికి నాకు మాటలు రావడం లేదు.

అన్నీ ఉన్న వాళ్ళకు అనితరసాధ్యమనుకున్న పని కూడా అతిసులువుగా జరిగిపోతుంది. కానీ ఏమీలేని నాలాంటి వాడికి అన్నీ సమకూర్చుకొనేసరికి తలప్రాణం తోకకొచ్చింది. దానికి తోడు అనుక్షణం ఎదురయ్యే అవాంతరాలనొక్కొక్కటీ తొలగించుకొనేసరికి ఓ ప్రపంచయుద్ధం చేసినంత పని అయింది. అన్నీ సిద్ధమై "హమ్మయ్య" అని ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మాయదారి విషజ్వరం "చికెన్ గున్యా" ఒంట్లోని శక్తినంతా హరించేసి పీల్చిపిప్పి చేసింది. అయినా గుండె గూటిలో ఏమూలో గూడుకట్టుకున్న చిన్న "ఆశ" మాత్రం చావలేదు. ఎందుకంటే–

నింగి వరకూ సాగిన ఆశాసౌధాలన్నీ పునాదులతో సహా కూలిపోయినాసరే, విరిగిన శిధిలాల్లో ఇరుక్కుపోయిన నేను మళ్ళీ పునాది రాళ్ళను పేరుస్తూనే ఉంటాను. ఎందుకంటే నేను ఆశాజీవిని మరి. అందుకే లేని ఉత్సాహాన్ని తెచ్చుకొని కర్తవ్యోన్ముఖుడనై కదిలాను.

బాలూ మీద ఓ పుస్తకం వ్రాస్తున్నానని తెలిసి నా మిత్రుడు "పుస్తకం వ్రాయాల్సినంత చరిత్ర ఆయనకుందా?" అడిగాడు ఆశ్చర్యంగా. "నా దగ్గర చాలా వుంది" అన్నాను ధీమాగా. ఓ క్షణం ఆలోచించి "యువతను ఊహల్లో విహరింప చేసే 'ఫిక్షనో', 'రొమాంటికో', 'సస్పెన్స్ థ్రిల్లరో' వ్రాస్తే నాలుగు డబ్బులొస్తాయేమో! ఏ సినిమా ప్రొడ్యూసర్ దృష్టిలో నైనాపడితే, నీ దశ కూడా తిరిగే అవకాశం ఉంది! కాస్త కమర్షియల్‌గా ఆలోచించడం నేర్చుకో" అంటూ సలహా ఇచ్చాడు. "కొందరు డబ్బు కోసం వ్రాస్తారు. కొందరు కీర్తి కోసం వ్రాస్తారు. నేను నా సంతృప్తి కోసం వ్రాస్తున్నాను" అన్నాను సమాధానంగా. నేను ధీమాగా ఆ మాట అనేసరికి నా దగ్గర "విషయం" ఏముందో తెలుసుకోవాలన్న ఉత్సుకత అతనిలో కలిగింది. "ఏం వ్రాయాలనుకుంటున్నావో నాలుగు ముక్కల్లో చెప్పు" అన్నాడు.

ఘంటసాల బుక్కులకు ముందుమాటలు వ్రాసి
అభిమానులెందరికో అండగా నిలిచాడు
నిలువెత్తు విగ్రహాన్ని నగరంలో నిలబెట్టి
గురు భక్తిని మెండుగా చాటుకున్నాడు
తెలుగు మరుగున పడకుండా తంటాలు పడుతున్నాడు
తెలుగు పద్యం వినాలని ఉబలాటపడుతున్నాడు
మమ్మీడాడీ కల్చర్ తరిమెయ్యాలంటున్నాడు
అమ్మానాన్నల పిలుపు వినపడాలంటున్నాడు
పాట చెవికి సోకితేచాలు పరిశీలిస్తూ వింటాడు
విశ్లేషణ చేసి మరీ ఇస్తాడు విలువైన సూచనలెన్నో
పాటించారా అవుతారు భావిభారతగాయకులు
లేకుంటే మిగులుతారు బాత్‌రూం సింగర్సుగా

––––




పాట పొలమునందు శ్రమించేటి కృషీవలుడు
మాట తోటలందు విహరించే విదూషకుడు
గంధర్వగానమందు ఘంటసాలకు వారసుడు
వెరసి తెలుగు తల్లికి గారాల స్వరపుత్రుడు

నా మనసులోని భావాలను వినిపించాను కాస్త ఆవేశంగా. విషయం ఉందని గ్రహించిన మిత్రుడు నోరు మెదపలేదు.

మనిషిలో ప్రతిభ ఉన్నప్పుడు, వయసుతో నిమిత్తం లేకుండా గుర్తించి గౌరవించడం మన కనీస బాధ్యత. అంతేకానీ, అతడు కాటికి కాళ్ళు చాపుకొనే వరకో, కాలధర్మం చెందిన తరువాతనో, లేక విదేశీయులెవరో గుర్తించిన తరువాత కానీ గౌరవింపబడే అర్హత రాదనుకోవడం శుద్ధ పొరపాటు. మన మధ్యఉన్న గొప్పవాడి గురించి రాస్తే, అతడి ప్రతిస్పందన, అనుభవాలు మనం తెలుసుకొనే అవకాశం ఉంటుంది. తద్వారా కొద్దో, గొప్పో మనకు ఉపయోగకరంగానూ ఉంటుంది. వాళ్ళను గౌరవించడం నిజంగా మన అదృష్టం. వారి అనుభూతులనాస్వాదించడం ఓ అనిర్వచనీయమైన అనుభూతి. నామటుకు నేను బాలూ సన్మాన సన్నివేశాల్లోనూ, వారి అనుభూతులు వివరిస్తున్న సందార్భాలలోనూ ఉద్వేగానికిలోనై కంటతడిపెట్టిన సందర్భాలున్నాయి. సలహాలివ్వడానికీ, సన్మానాలందుకోవడానికి ఘంటసాల ఎలాగూ మనమధ్య లేరు. కనీసం ఉన్న వాళ్ళ గురించి రాస్తే, వారు స్వరపరంగా అందిస్తున్న "సేవ" కు కొంతైనా ఋణం తీర్చుకున్నవాళ్ళమవుతాం.

----

ఇది ఓ కథానాయకుని కథ. అంటే మన తెలుగు సినిమాలలో అగుపించే "ఇరగదీస్తా", "చంపేస్తా", "నరికేస్తా" లాంటి పవర్‌ఫుల్ డైలాగులతో ఒక్క దెబ్బతో వందమందిని మట్టికరిపించే టైపు కాదు--

గుర్రంపై స్వారీ చేస్తూ కన్నెపిల్లల ఊహల్లో విహరించే రాకుమారుడు కాదు--
బిరుసైన కండరాల సొగసులతో మోటార్ బైక్‌పై ప్రమాదకరమైన వేగంతో దూసుకు వెళ్ళే మోడరన్ గ్రీకువీరుడు కాదు--

ప్రేమించిన పడతి కోసం ప్రణయగీతాలు పాడే ప్రేమదాసు కాదు--
ప్రేయసి దూరమైతే తట్టుకోలేక విరహగీతాలు పాడే దేవదాసు కాదు--
కవితామకరందాన్నంతా కలంలో చిలికించే కవి కాళిదాసు కాదు--
మంచి పాటతో
మంచి మాటతో
మనసు దోచుకున్న ఓ అసాధారణ మానవతామూర్తి కథ.

----

చెప్పిన విషయమే మళ్ళీ చెబితే పాఠకులు విసుగు చెందే అవకాశం ఉంది కాబట్టి, సాధ్యమైనంత వరకూ ప్రతి పేజీలో కొత్త విషయాన్ని సరికొత్తగా వివరించే ప్రయత్నం చేశాను.

----

రిలాక్సేషన్ కొరకు కొందరికి సిగరెట్టు
మరికొందరికి పాన్‌మసాలా
ఇంకొందరికి ఇంకేమేమో
నాకు మాత్రం బాలూపాటేమరి!

**చివరగా ఓ చిన్నమాట**

బాధలతో గుండెబ్రద్దలవ్వడానికి సిద్ధంగా ఉందా!
రోగాలతో తనువు సొమ్మసిల్లేసమయం ఆసన్నమయిందా!
ఆలస్యం చేయకండి!
బాలూ మాటవినండి! బాలూ పాటవినండి!
ఒక్కసారి ఈ పుస్తకం తిరగెయ్యండి!
సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శాంతి సౌఖ్యాలను మీ సొంతం చేసుకోండి!

------------------------

**మనవి**

వివిధ పత్రికలలో, టీ.వీ ఛానల్స్‌లో, కార్యక్రమాలలో బాలూగారు వెలిబుచ్చిన అభిప్రాయాలతోపాటు, శ్రీ గౌతమ్‌గారు గతంలో ప్రచురించిన "ముత్యాల స్వరాలు"లోని అంశాలు నా రచనకు ఆధారాలని మనవి చేసుకుంటున్నాను.

బాలూ స్వరజీవితంతో ముడిపడ్డ పాతతరం కళాకారులను కొత్త తరంవారికి పరిచయం చెయ్యాలన్న సంకల్పంతో అతికష్టంమీద నా శక్తిమేరకు పాత ఫొటోలను కొన్ని సేకరించడం జరిగింది. శిధిలావస్థలో ఉన్న వాటిని ముద్రించే ప్రక్రియలో, సాంకేతిక కారణాలవల్ల ఎక్కడైనా స్పష్టత లోపిస్తే, పాఠకులు అర్థం చేసుకొని సర్దుకుపోగలరని అర్థిస్తున్నాను.

**విన్నపము**

నాలాంటి ఓ అనామక రచయితకు, ఓ పుస్తకం వ్రాయడమంటే ఓ మహాయజ్ఞం నిర్వహించడంలాంటిదే. ఎందరో మహానుభావులు తమకు తోచిన రీతిలో అవసరమైనవి సకాలంలో సమకూర్చడం వల్ల అనుకున్న విధంగా ఈ యజ్ఞాన్ని నిర్వహించగలిగాను. ఎందరో మహానుభావులు – అందరికీ నా వందనాలు.

తెలిసో, తెలియకో ఈ నిర్వహణలో పొరపాట్లూ, తప్పులూ దొర్లితే అవి నాకూ, గొప్పతనమేదైనా ఉంటే అది ఆ మహానుభావులకూ చెందుతుందని వినమ్రతతో విన్నవించుకుంటున్నాను.

* * *



# బాలూ గురించి...

పూర్తిపేరు :- శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం
తండ్రిపేరు :- శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు
తల్లిపేరు :- శ్రీమతి శకుంతల
భార్యపేరు :- శ్రీమతి సావిత్రి
పుట్టిన తేదీ :- 4-6-1946
స్థలం :- కోనేటంపేట ( గతంలో ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో ఉంది.)
విద్యాభ్యాసం :- 3,4 తరగతులు - పి.సి.యన్. బోర్డు స్కూల్, నగరి.
5 వ తరగతి నుండి యస్.యస్.యల్.సి. వరకూ ఆర్.పి.బి.యస్. బోర్డు స్కూల్, శ్రీకాళహస్తి.
పి.యు.సి. శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు కాలేజ్, తిరుపతి
బి.ఇ. మొదటి సంవత్సరం - అనంతపురం ఇంజనీరింగ్ కాలేజ్.
మానసిక గురువులు :- ఘంటసాల, మహమ్మద్ రఫీ.
ఆదర్శ గురువు :- శ్రీమతి యస్.జానకి.
మొదటి రికార్డింగ్ :- 15.12.1966.
సినిమా పేరు :- శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న కథ.
పాటపేరు :- “ ఏమి ఈవింత మోహం ”.
అభినయించిన నటుడు :- శ్రీ శోభన్‌బాబు
సంగీత దర్శకుడిగా మొదటి చిత్రం :- కన్య - కుమారి

### విశిష్టపురస్కారాలు

1999 :- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గవర్నర్ శ్రీ రంగరాజన్ చేతుల మీదుగా “డాక్టరేట్” ప్రదానం
2001 :- రాష్ట్రపతి శ్రీ కే.ఆర్.నారాయణన్ నుంచి పద్మశ్రీ పురస్కారం.

### నేషనల్ అవార్డులు

1979 :- శంకరాభరణం (తెలుగు)
1981 :- ఏక్ దూజే కేలియే (హిందీ)
1983 :- సాగర సంగమం (తెలుగు)
1988 :- రుద్రవీణ (తెలుగు)
1995 :- గానయోగి పంచాక్షరి గోవాయ్ (కన్నడ)
1996 :- మిన్సార కనవు (తమిళం)

 

## రాష్ట్ర అవార్డులు

| | | |
|---|---|---|
| 1981 | :- | " కలైమామణి " తమిళనాడు రాష్ట్రప్రభుత్వంచే,<br>ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ అవార్డులు - పది పర్యాయాలు,<br>తమిళనాడు రాష్ట్రప్రభుత్వ అవార్డులు - మూడు పర్యాయాలు,<br>ఫిల్మ్ ఫాన్స్ అసోసియేషన్, మద్రాసు అవార్డు - ఇరవై సార్లు. |

## ఇతర అవార్డులు (మచ్చుకు కొన్ని)

| | | |
|---|---|---|
| 1-9-2002 | :- | 2001-2002 సంవత్సరాలలో హైదరాబాదులో జరిగిన టి.వి.యస్.విక్టర్ ఆలాపన మ్యూజిక్ అవార్డుల కార్యక్రమంలో నేపథ్యగాయకుడిగా "లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్" అవార్డు. |
| 5-8-2002 | :- | నెల్లూరులో "డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి" అవార్డు |
| 7-4-2002 | :- | న్యూఢిల్లీలో 2002 సంవత్సరంలో ఉగాది పురాస్కారాల సందర్భంగా ఢిల్లీ తెలుగు అకాడమివారిచే "లైఫ్ టైమ్ రాష్ట్రీయ వికాస్ శిరోమణి" అవార్డు |
| 2002 | :- | "స్వరలయ - కైరలి - యేసుదాసు" అవార్డు |
| 2001 | :- | "సంగీత గంగ" అవార్డు. |
| 1990 | :- | (అ) 'మైనే ప్యార్ కియా' చిత్రంలోని పాటలకు" ఫిల్మ్ ఫేర్" అవార్డు<br>(ఆ) నౌషాద్ సంగీత దర్శకత్వంలో పాడిన "తేరే పాయల్ మేరే గీత్" పాటకు మియాతాన్‌సేన్ సుర్ సింగర్ సంజార్ (బొంబాయి) అవార్డు<br>(ఇ) ఎన్నో ప్రముఖ పత్రికలూ, ప్రఖ్యాత సంస్థలు ఇచ్చిన అసంఖ్యాక అవార్డులు. |

## నెలకొల్పిన రికార్డులు

| | | |
|---|---|---|
| అ | :- | సినిమా మరియూ భక్తిగీతాలతో కూడుకొని ముప్ఫై ఐదు సంవత్సరాలలో, ముప్ఫై ఆరు వేల పాటలు పాడి త్వరలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు చేసుకోబోతున్న ఏకైక గాయకుడు. |
| ఆ | :- | 8-2-1981 లో, బెంగుళూరులో ఉపేంద్రకుమార్ సంగీత దర్శకత్వంలో, కన్నడలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ఏకధాటిగా 16 పాటలు పాడి నెలకొల్పిన రికార్డు. |
| ఇ | :- | ఒక రోజులో 19 తమిళ పాటలూ, 16 హిందీ పాటలు పాడిన గాయకుడు. |
| ఈ | :- | బాలు హీరోగా నటించిన "ఓ పాపాలాలి" (తమిళంలో కేళడికణ్‌మణి) చిత్రంలో "మాటేరాని చిన్నదాని" పాటను "గాప్" లేకుండా, గుక్క తిప్పుకోకుండా కంటిన్యూస్‌గా పాడి రికార్డు నెలకొల్పి సంగీత ప్రియులను అలరించాడు. |

* * *

## మొదటి భాగము

## గాయకుడిగా బాలూ





# మధురస్మృతులు

అవి అమ్మ కొంగుపట్టుకొని అమ్మవారి గుడికి వెళ్ళేరోజులు.

అక్క వెంట తిరునాళ్ళలో "రంగుల రాట్నం" ఎక్కి ప్రపంచం చుట్టేసిన అనుభూతిని పొందిన రోజులు.

అన్నదమ్ములతో కలిసి కోతికొమ్మచ్చి, గిల్లిదండ, గోళీకాయలు, ఎగుడు దిగుడు లాంటి ఆటలు ఆడుతూ, అల్లరి పాటలు పాడుతూ, చిల్లర పనులు చేస్తూ పెద్దలతో మొట్టికాయలు తింటున్నరోజులు. అప్పుడప్పుడూ గురువుల బెత్తపు దెబ్బలు తింటున్న రోజులు.

పలుచని బండరాళ్ళను యేటినీటిపై విసురుతూ కప్పగెంతులాట ఆడే రోజులు.

శ్రీరామనవమి పండగరోజు, ఆకాశమంత పందిళ్ళలో జరిగే హరికథలకు, బుఱ్ఱకథలకు బామ్మతోకలిసి క్రమంతప్పకుండా హాజరవుతున్న రోజులు. కడుపునిండా పానకం, వడపప్పు ఆరగిస్తున్న రోజులు. రాత్రిళ్ళు ఆలస్యమైతే హరికథా గానాన్ని ఆలకిస్తూ బామ్మ ఒడిలోనే ఆదమరచి నిదురించిన రోజులు.

చింతచెట్టెక్కి చిగురు కోసుకువచ్చి, అమ్మ చేత కమ్మగా పప్పు వండించుకొని, తృప్తిగా ఆరగించిన రోజులు.

పండుగ రోజులలో, తెల్లవారుఝామున లేచి అమ్మ చేత తలకు ఆముదంతో మర్దన చేయించుకొని (షాంపూ లేదు కాబట్టి) అరగంట సేపు ఆగి మరీ తల స్నానం చేస్తున్న రోజులు.

శివాలయంలో, దేవగన్నేరు చెట్టునీడల్లో కూర్చుని ప్రసాదాలు ఆర్తిగా ఆరగించేటి రోజులు.

దీపావళి పండుగరోజు బంధుమిత్రులతో కలసి సరదాగా టపాసులు పేలుస్తున్న రోజులు.

అవకాశం దొరికిందంటే చాలు, దొంగలా పాలమీద మీగడ ఆరగించేటి రోజులు.

దసరా పండుగ రోజు సాయంత్రం, జమ్మి చెట్టు వద్ద గుమికూడి, స్నేహితులను ఆప్యాయంగా కౌగిలించుకొని, ఆనందం పంచుకుంటున్న రోజులు.

సెలవు రోజుల్లో, అమ్మ చుట్టూ కూర్చుని, చింతకాయ తొక్కుతో కలిపిన చద్దెన్నం ముద్దలను చేతులలో వేస్తుంటే, పోటీపడి మరీ భోంచేస్తున్న రోజులు.

చలికాలంలో భోగిమంటలు వేసుకొని చలికాచుకుంటున్న రోజులు.

ఎండాకాలం రాత్రులలో చదువు ముగియగానే, మిద్దెల మీద చేరి పిల్లగాలిని ఆస్వాదిస్తూ, కాశీమజిలీ కథలు చెప్పుకుంటూ, నిద్రలోకి జారుకుంటున్న రోజులు.



ఆగస్టు 15 వచ్చిందంటే చాలు, దేశనాయకుల పటాలు పట్టుకొని "భారత్ మాతాకీ జై", "గాంధీ మహాత్మునికీ జై" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తూ, దేశభక్తి ఉప్పొంగే హృదయాలతో, వీధుల వెంట తిరుగాడిన రోజులు.

ఆ రోజు విడుదలైన సినిమా "పాంప్లెట్" కోసం పబ్లిసిటీ యెద్దుల బండి వెంట మైళ్ళ దూరాలు నడిచి వెళ్ళిన రోజులు.

సెలయేటి నీటిలో పాదాలు కదుపుతూ
కోయిలమ్మ పాటలు వింటున్న రోజులు
సముద్రపుటొడ్డున కూర్చుని ఆకాశపుటంచులు చూస్తూ
అతివల అందాల సొగసులను తలచుకొంటున్న రోజులు
కాళరాత్రిలో కరిగి పోయిన కన్నెపిల్ల నిట్టూర్పులను  వింటూ
కాలే కడుపులతో రగిలే యువత భవితనూహించుకుంటున్న రోజులు
కంటికింపైన రమణీయ దృశ్యాలతో
కడురమ్య శిల్ప కళాక్షేత్రదర్శనాలతో
మనసు నిండుగా రంజింపబడిన రోజులు
పసిపాప  బోసినవ్వులోన
విరిసిన మరుమల్లె పువ్వులోన
ఎనలేని సిరులేవో అగుపించిన రోజులు
పంచభూతకమయమయిన ప్రపంచాన
అణువణువునా అందాలేవో అగుపించిన రోజులు
విడదీయని బంధాలు పెనవేసుకున్నరోజులు
అన్నింటికీమించి
ఘంటసాల తన గానంతో ఆంధ్ర ప్రేక్షకులకును ఉఱ్ఱూతలూగిస్తున్న రోజులు.

* * *

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bahumukhapragnasali+Balu**

* * *